# అన్నా క్యాంటీన్లు కూడా మూసేస్తారా...?

## మాజీ మంత్రి పొంగూరు నారాయణ సూటి ప్రశ్న

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** నెల్లూరు నగరం 46,47వ డివిజన్లలో...బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ల టీడీపీ నాయకులు,కార్యకర్తలు.బాణాసంచా కాల్చి నారాయణకి ఘనస్వాగతం పలికి..శాలువాలతో సత్కరించారు. వర్ధిల్లాలి నారాయణ నాయకత్వం అంటూ నినాదాలు హోరెత్తించారు. అనంతరం నారాయణ డివిజన్లలోని ములుముడి బస్టాండ్, చిన్నబజారు తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ... ప్రజల్ని ఆప్యాయంగా పలకరించారు. బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను అందచేసూ వైసీపీ వైఫల్యాలను తెలియజేశారు. మాజీ మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ (మిగతా 2 లో)


# విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 12 నవంబర్, 2023 | 8 పేజీలు


# భగ్గుమంటున్న వరికుంటపాడు వైసిపి రాజకీయం?

## అధిష్టానానికి తలనొప్పిగా మారిన కొందరి నేతల వైఖరి

## ఆధిపత్యపోరులో నలుగుతున్న సామాన్య కార్యకర్తలు.

**విశాలాంధ్ర-వరికుంటపాడు :** విలక్షణమైన రాజకీయానికి పెట్టింది పేరు ఉదయగిరి నియోజకవర్గం. మేకపాటి కుటుంబీకులకు పెట్టని కోట ఉదయగిరి నియోజకవర్గం. అది ఒకప్పటి మాట. ప్రస్తుత శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పై వైసీపీ అధిష్టానం బహిష్కరణ వేటు వేసింది.దీంతో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు వైసీపీకి కొంత అనుకూలంగా లేవని చెప్పవచ్చని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా ఎనిమిది మండలాలు కలిగిన పెద్ద నియోజకవర్గం ఉదయగిరి. కొన్ని మండలాల్లో కొంతవరకు నాయ కులు వేచిచూసే ధోరణిలో ఉన్న, మరికొన్ని మండలాల్లో బహిరం గంగానే నువ్వా నేనా అంటూ పార్టీలోనే అంతర్గత పోరు కొనసాగు తున్నట్లు వారన్నారు. రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండే వరికుంట పాడు మండలంలో మాత్రం నివురు గప్పిన నిప్పులా వైసీపీ రాజకీయం కొనసాగుతుంది. రెండు బలమైన వర్గాలు డి అంటే డి అంటూ పోటీ పడుతూ సామాన్య కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒక వర్గంలో సింగిల్ విండో చైర్మన్, జెసిఎస్ కన్వీనర్ పదవులు ఇప్పటికే పొందారు. ముఖ్యంగా మండలంలో కీలక పదవైన కన్వీనర్ పదవి కూడా అదే వర్గానికి లభించినట్లు సోషల్ మీడియాలో వార్తలు వెలువడ్డాయి.మరొక వర్గం మాత్రం వైసీపీ అధిష్టానం కన్వీనర్ పదవి మాకే అని హామీ ఇచ్చిందని వారంటున్నారు.జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని ఒక వర్గం మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. మరొక వర్గంలో కీలక నేతలైన జడ్పిటిసి సభ్యులు, మాజీ సింగిల్ విండో చైర్మన్, మండల కీలక నేతలు ఎవరు ఆ కార్యక్రమంలో పాల్గొనక పోవడం కొసమెరుపు. జడ్పిటిసి స్వగ్రామమైన రామాపురంలో వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమానికి జడ్పిటిసి కానీ ఆయన వర్గం కానీ సహకరించలేదని స్థానికులు అన్నారు.గడచిన కొంతకాలం నుంచి మండలంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న సరే, సమన్వయకర్తలు రావడం పోవడమే కానీ నాయకులను సమన్వయ పరిచిన పరిస్థితి కనపడడం లేదని వైసిపి కార్యకర్తలే బహిరంగంగా చర్చిస్తున్నారు. ముందు ముందు రోజుల్లో మండలంలో వైసీపీ పరిస్థితి ఎలా ఉండబోతుందో అని సగటు వైసిపి కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

# ప్రజల దహార్తిని తీర్చండి

## రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నేతల డిమాండ్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** జలదంకి చిన్నక్రాక బ్యాలేసింగ్ రిజర్వుయర్ నీటిని నింపి జలదంకి మండలంలోని గ్రామాలకు కావలి మండల ప్రాంత ప్రజలకు దహార్తిని తీర్చాలని శనివారం రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో చిన్నక్రాక రిజర్వుయర్ సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అద్యక్షులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు తాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల ఇవతల నవంబర్లో నీటి కరువు ఎప్పుడు చ్హుడాలేదని కురవ వలసిన వర్షాలు టైంకు సకాలంలో తగ్గినంత వర్షం పడనందున ఈ ప్రాంతంలో చెరువులు అన్నీ ఖాళీ అయినందున భ్హుగర్బ జాలాలు అడుగంటాయి కావలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చిన్నక్రాక జలదంకి మండలంలోని కొన్ని గ్రామాలకు నీటి అవసరం ఉందని లక్ష మందికి పై చిలుకు తాగు నీరు అందటం లేదు ఇప్పటికి కావలి పట్టణంలో తాగు నీరు అందక ట్రాక్టర్లుతో నీరు అందిస్తున్నా బుడమగుంట ఇందిరమ్మ కాలనీ జగనన్న కాలనీ తదితర పలుప్రాంతాలకు నీరు అందక నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారు ప్రభుత్వ అదికారులు ప్రజా పతినిధులు చోద్యం చ్హుస్తున్నారు ఇప్పటికైనా నెల్లూరు జిల్లా కలెక్టర్ స్పందించి చిన్నక్రాక బ్యాలేసింగ్ రిజర్వుయర్ నీళ్ళు నింపి కొంత మేరకు అయిన కావలి పట్టణ ప్రాంత ప్రజలకు నీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వన్నికి విజ్ఞప్తి చేశారు ....ఈ కార్యక్రమనికి గ్రామస్తు పాల్గొన్నారు..

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** నెల్లూరు నగరంలోని ఎంపీపీ ఎస్ దర్గామిట్ట పాఠశాల నందు శనివారం బిటిఏనెల్లూరు జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలగుంట మోహన్ రావు మొదట బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలేలకు నివాళి అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా నిరంకుశ విధానంలో ముందుకు పోతుందని దీన్ని బహుజన టీచర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో బహుజనటీచర్అసోసియేషన్ చాలా చక్కగాపనిచేస్తుందని రాబోయే కాలంలో కూడారెట్టించిన ఉత్సాహంతో నూతన కమిటీ పని చేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లగుంట మోహన్ రావు పర్యవేక్షణలో నెల్లూరు జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షులు పి చిన్నయ్య , గౌరవ సలహాదారు పిజిడి కృపాల్ , అధ్యక్షులుగామణిసుబ్బుఅసోసియేట్ అధ్యక్షులుగా ఎస్ కే అబ్దుల్లా ,వర్కింగ్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసులు , ప్రధాన కార్యదర్శిగామాస ప్రసాద్ అదనపు ప్రధాన కార్యదర్శి ఆనందరావు , డిప్యూటీ సెక్రటరీ జనరల్ యు వెంకట్రావు , ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎద్దు శ్రీనివాసులు ట్రెజరర్ ఎస్ కే రియాజ్ , ఆడిట్ సెక్రటరీటి.కృష్ణ (మిగతా 2 లో)

# ఆజాద్ సేవలు చిరస్మరణీయం : కలెక్టర్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** మౌలానా అబుల్ కలాం ఆజాద్ మన దేశానికి చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని శనివారంకలెక్టర్ క్యాంపుకార్యాలయంలో మౌలానా చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ మౌలానా ఆజాద్ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా భారత స్వాతంత్రం కోసంపోరాడారన్నారు .స్వాతంత్రానంతరం భారత ప్రధమ విద్యాశాఖ మంత్రిగా, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా ఎనలేని సేవ చేశారని కొనియాడారు. విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సాటి చెప్పిన గొప్ప దార్శనికుడు అని పేర్కొన్నారు. అలాగే మైనారిటీల సంక్షేమం కోసం,హిందూ ముస్లిం ఐక్యతకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు .ఆయన జన్మదినాన్ని మైనార్టీ సంక్షేమ దినం ,జాతీయ విద్యా దినోత్సవంగాప్రభుత్వం నిర్వహిస్తున్నదని అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకుని ఆయన సూచించిన మార్గంలో నడిచి , ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పేర్కొన్నారు.

# మేనిఫెస్టోపై తెలుగు తమ్ముళ్ళ ప్రచారం

**విశాలాంధ్ర - కావలి :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు మాలేపాటి భాను ఆధ్వర్యంలో దగదర్తి మండలం అనంతవరం గ్రామం, లయన్స్ నగర్‌లో శనివారం "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో చేరుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. గ్రామ ప్రజలతో భవిష్యత్తుకు గ్యారెంటీలో చంద్రబాబు పేర్కొన్న అంశాలను తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. పేద ప్రజలకు సంవత్సరానికి తెలుగుదేశం పార్టీ ఇచ్చే ఆదాయాన్ని తెలియజేస్తూ, బాండు రూపంలో వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైసీపీ పాలనంతా అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రజా సంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు జలదంకి శ్రీహరి నాయుడు, పులి సీనయ్య, చేజర్ల ఇబ్రిన్, పొడ మేకల కొండయ్య, నరహరి హరిబాబు, తోకల యలమందయ్య, పొట్టేళ్ల సీనయ్య, అప్సర్, చక్రపాణి, గిరి, నాగేశ్వరరావు, మాల్యాద్రి, కాకాని మహేష్, మద్దెల వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి వెంకయ్య, కాకుటూరు హరి, చినకొండయ్య, పొట్లూరు పెంచలయ్య, అడప లక్ష్మయ్య, లక్ష్మయ్య, అడప వెంకటరావు, నరేష్, గాలి సుధా, గోపసాని పెంచలయ్య, గోపసాని అనిల్, మిథున్, గోపసాని పుల్లయ్య, హరిబాబు, ఒంటేరు రత్తయ్య, గడ్డం మస్తానయ్య, పరసు శుభకర్, మంద సురేంద్ర, ఏగురి ప్రవీణ్ బాబు, బద్దిపూడి విజయ్, కత్తి సునీల్, జలదంకి నరేష్, బొట్ట మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లను మూసేస్తారా..

(మొదటి పేజీ తరువాయి)

నిరుపేదల కోసం అన్నాక్యాంటీన్లు తీసుకువస్తే..వాటిని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఏసీ బస్ షెల్టర్లు ఏర్పాటు చేస్తే వాటిని కూడా మూసేశారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి తెలిసింది ఒక్కటేననిఅరాచక పాలనఅక్రమ కేసులు పెట్టించి అరెస్టులు చేయించడమేనని ఆరోపించారు. ప్రజలందరూ వ్యతిరేకంగా ఉన్నారనిఖచ్చితంగా 2024లో ప్రజలే వైసీపీకి బుద్ది చెప్పిటీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించబోతున్నారని జోష్యం చెప్పారు. తెలుగుదేశంతోనే సుపరిపాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా ,47వ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు..డివిజన్ ఇంచార్జ్ గణేష్..46వ డివిజన్ అధ్యక్షుడు మహేంద్ర రెడ్డి..మణికుమార్ రెడ్డి..కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రచార కార్యదర్శిగా కోలా కిరణ్ కుమార్ , మహిళా కార్యదర్శిగా ఆర్ భాగ్యమ్మ ని ఎన్నుకోవడం జరిగింది.అలాగే 17 మంది జిల్లా కార్యవర్గ సభ్యులను, 13 మందిరాష్ట్ర కౌన్సిలర్లనుఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్ నూతనంగా ఎన్నుకోబడిన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తర్వాత బి టి ఏ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి ఆదినారాయణ మాట్లాడుతూ బిటిఎ నెల్లూరు జిల్లాలో బాగా పని చేస్తుందని ఉపాధ్యాయులు అందరూ బహుజన టీచర్ అసోసియేషన్ సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి టి ఏ నెల్లూరు జిల్లా పూర్వ అధ్యక్షులు యం.ఆర్. చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ రాష్ట్ర కార్యదర్శి ఉట్ల రవి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. మనోజ్ కుమార్ పేర్నాటి రామకృష్ణ ,మేకొండ భాస్కరరావు, పి లక్ష్మయ్య, శంకరయ్య,గోవిందయ్య, డి కోటేశ్వరరావు,ఎద్దు బ్రహ్మయ్య, చెక్కారవి ,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నటుడు చంద్రమోహన్ మృతి బాధాకరం

**విశాలాంధ్ర - కావలి:** సీనియర్ నటులు చంద్రమోహన్ మృతి బాధాకరమని తెలుగుదేశం నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీరోగా, కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలు అలవోకగా పోషించిన నటుడు చంద్రమోహన్ అని అన్నారు. ఆయన మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. చంద్రమోహన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కావ్య కృష్ణారెడ్డి

**విశాలాంధ్ర - కావలి:** దీపావళి పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికీ టీడీపీ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, కావ్య కృష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ 'దీపావళి అంటేనే కాంతి - వెలుగు, చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి అని తెలిపారు. తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.

## దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు పోతుల



**విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :** దీపావళి పండుగను పురస్కరించుకొని కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్య మున్నదన్నారు.లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ప్రజల పై ఉండాలనీ, సిరి సంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేకు సమస్యలు తెలిపిన ఉపాధ్యాయులు

**విశాలాంధ్ర-కావలి:** ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి తెలియజేశారు. శనివారం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను కలిసే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నెల్లూరు జిల్లా శాఖ తరపున ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు కే.కే.రాజగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అనీల్ కుమార్ విచ్చేశారు. నూతనంగా బాధ్యతలు తీసుకుంటున్న డివిజన్ లోని బోగోలు, కొండాపురం, కలిగిరి, జలదంకి, కావలి టౌన్, కావలి రూరల్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ప్రమాణస్వీకారం, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లోఅపస్ కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనతో విసుగెత్తిపోయాం -టీడీపీ

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** ఏ ఇంటికెళ్లినాఏ షాపుకెళ్లినామాజీ మంత్రి నారాయణకి భరోసా ఇస్తున్న ప్రజలునెల్లూరు 6 డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయంనెల్లూరు నగరం 6వ డివిజన్ స్టోన్ హౌస్‌పేటలో బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా పప్పులవీధిలోని వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డివిజన్‌లోనిప్రతీ షాపుకెళ్లి బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీకరపత్రాలుఅందచేస్తూరాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇందుకుప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని 2024లో టీడీపీని మిమ్మల్ని ఖచ్చితంగాగెలిపించుకునితీరుతామనినారాయణకి భరోసా ఇచ్చారు. దీనికి నారాయణ వారందరికి ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వమంటే ఎప్పుడైనా ప్రజల శ్రేయస్సు చూడాలని తెలిపారు. ఈ అరాచక ప్రభుత్వానికి అవేమి పట్టవన్నారు. డెవలప్‌మెంట్ లేకపోతనే అరాచక పాలన సాగుతుందన్నారు. ఎప్పుడో కేసుని ఇప్పుడు తప్పుగా చూపించి చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని కాబోయే మంత్రి పొంగూరు నారాయణ అని ధీమా వ్యక్తం చేశారుఏ ఇంటికెళ్లినాఏ షాపుకెళ్లినా2024లో మిమ్మల్ని ఖచ్చితంగా నారాయణన్ని గెలిపించుకుని తీరుతామని... ఆశీర్వదించడం గొప్పవిషయమన్నారు. నెల్లూరులో కూడా రాక్షస పాలన కొనసాగు తోందని మండిపడ్డారు. నెల్లూరునగరాన్నిఅభివృద్ధిచేసింది నారాయణే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, 6 డివిజన్ అధ్యక్షుడు కొండప్రవీణ్ శంకర్ డివిజన్ ఇంచార్జి గుట్ట అన్నపూర్ణ,టిడిపి ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో రైతాంగాన్ని ఆదుకోండి -రైతుసంఘం డిమాండ్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** జిల్లాలో 4 లక్షల ఎకరాలకు నిరందించండి, రైతాంగాన్ని ఆదుకోండి. రైతుసంఘం డిమాండ్ చేసింది. 14 తేదీన జరిగే ఐఏబీ సమావేశంలో సోమశిలలో వుండే నీరు 30 టీఎంసీలో డెడ్ స్టోరేజ్ 7.5, టీఎమ్ సీ ఆవిరికి 2 టీ ఎమ్ సీ, తాగునీటికి 3 టీఏసీ 3 టీఏసీ మొత్తం 12 టీఎమ్‌సీ పోను మిగిలిన 18 టీఎమ్‌సీ లు అక్కడక్కడా చెరువులలో రామన్నచెరువు అల్లూరు చెరువు కలిగిరి రీనర్వాయరు సర్వేపల్లి చెరువు రాళ్ళపాడు లాంటి వాటిలో షుమారు 4 నుండి 5 టీఎమ్‌సీ లు సాధారంగా వర్షాలు లేకపోయింది. సుమారు 5 టీ ఎమ్ సీ లు పైగా సోమశిల కు ఇన్ ఫ్లో ఉంటుంది. ఇప్పటి పరిస్థితి ఇలాగ్గే వున్నా 30 టీఎమ్‌సీలు నీరు లభ్యం అయ్యే అవకాశం వుంది. కాబట్టి ఒక టీఎమ్‌సీకి 12000 నుండి 15000 లకు అరుతడులు పై నీరు ఇచ్చి 375000 ఎకరాలు పండించ వచ్చు..2012 డిసెంబర్ 15 నాటికీ సోమశిలలో డెడ్ స్టోరేజే, తాగు నీరు ఆవిరికి పోను నవంబర్ డిసెంబర్ నెలాఖరుకు సుమారు 5 నుండి 8 వరకు ఇనఫ్లో ఎస్టీ మేట్ వేసుకొని మొత్తం 24.50 టీ ఎమ్ సీ లెక్క వేసి 3 లక్షలుఎకరాలకునీరు ఇచ్చింది. ఐఏ బీ. అమలు చేసింది కూడా.. ఒక వేల రేపు 17 నుండి వర్షాలు వస్తే ఇంకా మంచిది .కావున జిల్లా అధికారులుఐఏబీకి అన్నీ రైతు సంఘాలను పిలిచి అందరి అభిప్రాయం తెలుసుకొని నిర్ణయం చేయాలని రైతుసంఘం జిల్లా కమిటీ కోరింది. సమావేశానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు. పి శ్రీ రాములు అధ్యక్షత వహించగా, సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ జిల్లా సహాయకార్యదర్శులు వెంకటకృష్ణయ్య, రమేష్, గండవరపు శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు శుభాకాంక్షలు

**విశాలాంధ్ర- ముత్తుకూరు:**కె.జి.ఆర్ వాలీబాల్ కప్ 2023 లో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వ్యవసాయ , సహకార, మార్కెటింగ్, శాఖ మంత్రి రాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు మండల కేంద్రంలోని వీఆర్‌ఎమ్‌ఆర్ వాలీబాల్ ప్రాంగణంలో రాష్ట్ర వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పురుషుల చెట్లు ఆరు పాల్గొనగా, మహిళల చెట్లు నాలుగు పాల్గొన్నాయి. పురుషుల విభాగంలో చెన్నైకి చెందిన జీఎస్టి టీం మొదటి బహుమతిని గెలుపొందగా వారికి లక్ష రూపాయలతోపాటు కప్పును కూడా మంత్రిఅందజేశారు. అలాగే రెండవ బహుమతిగా డేంజర్ బాయ్స్, మూడవ బహుమతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, నాలుగవ బహుమతిగా డీజే వైష్ణవి కాలేజ్, ఐదవ బహుమతిగా ఇండియన్ బ్యాంక్, ఆరవ బహుమతిగా ఏపీ బాయ్స్ బహుమతులను గెలుచుకోగా మంత్రి వారికి కప్పులతో పాటు నగదు బహుమతులను కూడా అందజేశారు. అలాగే మహిళల విభాగంలో నాలుగు టీంలు పాల్గొనగా మొదటి బహుమతిని జఫర్ యూనివర్సిటీ 50 వేల నగదు తో పాటు, షీల్డ్ ను కూడా మంత్రి అందజేశారు. అలాగే రెండవ బహుమతిగా పీకేఆర్ కాలేజ్, మూడవ బహుమతిగా నేషనల్ అకాడమీ, నాలుగవ బహుమతి కింద కేసీఆర్ యూత్ ఆంధ్ర ప్రదేశ్ జట్లు గెలుపొందె. గెలుపొందిన జట్లకు మంత్రి నగదు తో పాటు, షీల్డును కూడా బహూకరించారు. ఈ కార్యక్రమంలో అదా నీకు కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జి జె రావు, పార్టీ మండల కన్వీనర్ మెట్టవిష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, సర్పంచులు బూదురు లక్ష్మి, అన్నా బత్తిన కృష్ణవేణి, ముసునూరు జనార్దన్ రెడ్డి, ఆలపాక సీనయ్య, పర్ల కొండ ప్రతాప్, ఎంపిటిసి నవీద్ భాష, వెంకటేశ్వర్లు, నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామిరెడ్డి, రాగాల వెంకటేశ్వర్లు, మామిడాల సీనయ్య, సుబ్బయ్య, ఎస్ ఐ శివ కృష్ణ రెడ్డి, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు పెంచలకోన క్షేత్రంలో దీపావళి వేడుకలు

**విశాలాంధ్ర - రాపూరు :** రాపూరు మండలం, పెంచలకోన క్షేత్రం, శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వా మి వారి దేవస్థానంలో ఈ నెల 12 వతేది అనగా ఆదివారం శ్రీవారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం, దీపావళి సందర్భంగా ఉదయం గం.4లకు మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారము ప్రత్యేక పుష్పాలంకరణ, విశేష నృసింహ హోమం, ఉ 11 లకు దీపావళి ఆస్థానము రథోత్సవం నరకాసురవధ అత్యంత వైభవంగా జరుగును. కావున భక్తగ్రేసరులెల్లరు స్వామివారి ఆలయమందు జరుగు కార్యక్రమాలలోపాల్గొని శ్రీవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీవారి కృపా కటాక్షములకు పాత్రులు కాగోరుచున్నామని ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలియజేసారు.

## ఆలయ భూములు వేలంపాట

**విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం:** దేవస్థానమునకు చెందిన బుచ్చిరెడ్డిపాలెం మండలం పెనుబల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 284/సి లోని ఎ. 1.29 సెంట్లు, కోవూరు మండలం పాటూరు గ్రామం లోని సర్వే నెంబర్ 479 లోని ఎ 1.50 సెంట్లు మరియు నందిసేవ ప్రత్యేక ధర్మాదాయ సంస్థకు చెందిన ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామంలోని మొత్తం ఎ 8.65 సెంట్లు మాగాణి/మెట్ట భూములకు 3 సంవత్సరములు కాలపరిమితికి గాను శనివారం నాడు బహిరంగ వేలంపాటలు నిర్వహించుట జరిగినది. రూ 1,32,000 లు ఆదాయం లభించినది. ఈ వేలంపాటలో దేవస్థాన చైర్మన్ శ్రీ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దేవస్థానం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావధుల గిరికృష్ణ, దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, దేవస్థాన సిబ్బంది, సదరు గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వని సీఎం

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :**బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీలీ కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని 14వ వార్డు శ్రీనగర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాగేశ్వరావు పార్టీ మినీ మేనిఫెస్టోలోని తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాతలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి, ఇంటింటికి సురక్షిత నీటి సరఫరా అంశాలను స్థానికులకు వివరించిన నాగేశ్వరావు. ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్న జగన్మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుమ్మడి బ్రహ్మయ్య స్థానిక నాయకులు దార్ల శ్రీను, దార్ల మాలకొండయ్య, పోలయ్య, దార్ల వెంకటేశ్వర్లు, కాకుమాని మాల్యాద్రి, మల్లెబోయిన ప్రసాద్, గుమ్మడి శివ, తూపిలి వెంకటరావు, గల్లా రాధాకృష్ణ, గళ్ళ హరి, గోలి ఏడుకొండలు, యల్లంటి మాల్యాద్రి, కోటపురి శీను, బెంగళూరి సుధాకర్, బాబి, అజయ్, వెంకట్రావు, చక్రవర్తి, సాయి అశోక్, చెంచు కృష్ణయ్య, బలరామ రాజు, వెంకట్రావు, మాధవ పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, పద్దెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, రావి వెంకటేశ్వర్లు, షేక్ మున్నా, పులి నాగరాజు, సయ్యద్ జియావుద్దీన్, షేక్ కరిముల్లా, మచ్చా మనోహర్, గౌస్ బాషా, గుమ్మా శివ, మచ్చ మనోహర్, మనికే మాల్యాద్రి, లింగాబత్తిన మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చలో విజయవాడ జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం:** ఈనెల 15న విజయవాడలో జరిగే సిపిఎం ప్రజా రక్షణ బేరి మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆయన శనివారం సిపిఎం కార్యాలయంలో చలో విజయవాడ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తురన్నారు. బిజెపి పాలనలో దేశం అస్తవ్యస్తంగా తయారైందని ప్రభుత్వం రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నారన్నారు. వారు మత ఉద్రిక్తతలన రేపి పరిపాలన కొనసాగించాలనుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం కేంద్రం అడుగులకు మడుగులు ఓత్తుతూ వారి ఆజ్ఞలను తూచే తప్పకుండ పాటిస్తూ ప్రజలపై మోయలేని భారాలను వడ్డిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, ఆవాజ్ నాయకులు షేక్ జానీ భాష, షేక్ మునీర్ అహ్మద్, షేక్ ఖాదర్ బాషా, బాబు, సిపిఎం పార్టీ నాయకులు సురేష్, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిచర్ల రహదారిలో ఆదమరిస్తే అంతే సంగతులు

**విశాలాంధ్ర-లింగసముద్రం :**ఆ రహదారిపై ప్రయాణం సాగించాలంటే ప్రమాదం అతి సమీపంగా పొంచి ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ఖాతా హోటల్ నుండి మొగిలి చర్ల వెళ్లే రహదారిలో ప్రాజెక్టు బంగ్లాదగ్గర మలుపు సమీపంలో పొంచి ఉందనే అభిప్రాయాలు వాహనదాల నుండి వస్తున్నాయి. సమీపంలో చిన్న నీటి కాలువ ఉండటంతో వర్షాలు పడిన సమయంలో కాలవపై ఏర్పాటు చేసిన వంతెన రోజు రోజుకు కోసుకు పోతున్నాయి.రహదారి పక్కనే పెద్ద గొయ్యి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు ఆ గొయ్యిని గమనించి మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నే రావాలి:రాయవరపు మధుసూదన్ రావు

**విశాలాంధ్ర -వరికుంటపాడు:** వై నీడ్ ఎపి జగన్ కార్యక్రమం మండలంలోని రామాపురం పంచాయతీ పరిధిలో జరిగింది. ప్రతి గడపకు వైసిపి నాయకులు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రత్యక్షంగా లబ్ధిదారులను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్ రాయవరపు మధుసూదన్ రావు, మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, వైసిపి నాయకులు దారపునేని చెన్నారాయుడు ప్రసంగించారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వై నీడ్ ఏపీ జగన్..జెడ్పిటిసి రావిళ్ళ నాగేంద్ర ఎక్కడ..?



**విశాలాంధ్ర-వరికుంటపాడు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమం మండలంలోని రామాపురం సచివాలయం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్ వర్గం హాజరయింది. వరికుంటపాడు జడ్పిటిసి స్వగ్రామమైన రామాపురంలో జడ్పిటిసి రావిళ్ళ నాగేంద్ర కార్యక్రమంలో పాల్గొనక పోవడంపై వైసీపీ శ్రేణులు, ఆయన వర్గం గంధర గోళానికి గురయ్యారు. రానున్న కొద్ది రోజుల్లో ఎన్నికలు సమీపిస్తుండగా వరికుంటపాడు మండలంలో నాయకులు మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించడం పార్టీకి నష్టం కలిగిస్తుంది అనుటలో ఎటువంటి సందేహం లేదు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

**ల్లవిశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం:** స్వతంత్ర సమరయోధుడు, జాతీయవాదైన అబ్దుల్ కలాం ఆజాద్ 136వ జయంతిని బుచ్చిరెడ్డిపాళెం మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ మండల కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం గొప్ప ఆదర్శనీయుడన్నారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు షేక్ జానీ భాష, ఖాదర్ భాషా, బాబు, సిపిఎం నాయకులు గండవరపు శ్రీనివాసులు, పోతంశెట్టి శ్రీనివాసులు, సురేష్ రఘురామయ్య, చల్లకొలుసు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళిశుభాకాంక్షలు:టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**చెడు పై మంచి విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి అని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు శుభం చేకూరాలని, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కల గాలని, సరికొత్త వెలుగులతో జీవితాలు ప్రకాశించాలని ఆకాంక్షించారు.

## ఆదరణ కేంద్రానికి నిత్యావసర వస్తువులు వితరణ

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలుమండలం నాగులవరానికి చెందిన కాంద్రగంగి నాయుడు కుమారుడు కాంద్రసతీష్ నాయడు యవనేస్తంతరపున ముంగమూరు వద్దగల భవాని ఎడ్యుకేషనల్ సొసైటీఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి శనివారం రూ.15వేలు విలువచేసే నిత్యావసర వస్తువులు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదరణకేంద్రం డైరక్టర్ సింహాద్రిరావు మాట్లాడుతూ సతీష్ నాయుడు ఇలాంటి అనాథలను గుర్తించి వారికి సహాయం అందజేయడం ప్రశంసనీయమన్నారు.సతీష్ నాయుడు లాంటివారుసమాజానికిఎంతో అవసరమన్నారు ప్రతినెలాతాము అడుగకుండానేసహాయం చేస్తున్న ఆయనకు ప్రత్యేకంగాధన్యవాదాలు తెలిపారు,పై కార్యక్రమంలోఆదరణకేంద్రం వ్యవస్థాపకరాలు భవాని, యవనేస్తంసభ్యులు తదితరులు పోల్గొన్నారు

# తీవ్రవర్షాభావం...రబీ సాగుకు అవరోధం

**విశాలాంధ్ర -మనంబోలు :** ఈ ఏడాది తీవ్ర వర్షాభావం రైతులకు శాపంగా రబి సాగుకు ఆటంకంగా మారింది. అక్టోబర్ నుండి ప్రారంభమయ్య రబి సాగు డిసెంబర్ 15 వరకుఅదనుగా ఉంటుంది. అక్టోబర్ నెలకు ముందు నుండే భారీ వర్షాలు కురిసి చెరువుల్లో నీళ్లు ఉంటే నార్లు పోసుకుని ఇదే సీజన్లో రైతన్నలు బిజీ బిజీగా ఉంటారు. అయితే ఈ ఏడాది అందుకు భిన్నంగా తీవ్ర వర్షాభావం. లోటు వర్ష పాతం రైతులను కృంగదీస్తోంది. తెలుగు గంగ జలాశయం11.టీఎంసీలు. సోమశిల జలాశయంలో25టీఎంసీల నీరు నిల్వ ఉన్నాయి. వీటిని ఉన్న పలం గా వ్యవసాయానికి వదిలితే తీవ్ర వర్షాభావం తలెత్తితే కనీసం తాగునీటికి ఇబ్బంది ఏర్పడుతుందని అధికారులు జాగ్రత్త పడుతున్నారు. ప్రస్తుతం కండలేరు బండేపల్లి కింద మాగాణి భూములు వెలవెలబోతున్నాయి. బండేపల్లి బ్రాంచ్ కాలు కింద షుగర్ లెస్ వరి పంట అదును తప్పుతుందని రైతులు దిగులు పడకుచున్నారు. గత ఏడాది రెండు సార్లు నారు మళ్ళు దెబ్బతిన్నా మళ్లీ నార్లు పోసుకొని పండిన షుగర్ లెస్ పంట రైతులకు కాసులు కురిపించింది. షుగర్ లెస్ పంట పండించిన రైతులు మంచి గిట్టుబాటు ధరకు ధాన్యంఅమ్ముకొనిఈ ఏడాది కూడా షుగర్ లెస్ పంటను బాగా పండించాలని ఆశగా ఎదురు చూస్తున్నారు. నవంబర్ డిసెంబర్ నెలలో బంగాళాఖాతంలో తుఫాను వర్షాలతో అలవాటు పడ్డ రైతన్నలకు తుఫాను వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ""దీపావళి "పండుగ మీద తీవ్ర ప్రభావం చూపిస్తోంది. వ్యవసాయ పనులు లేక వ్యాపారాలు కూడా అంతమాత్రంగానే ఉన్నా యని వ్యాపారస్తులు చెబుతున్నారు.

### వర్షాలు కురుస్తాయి. నిరాశ పడవద్దు:జకీర్

ఈ ఎడది తీవ్ర వర్షాభావవున్నా రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని రైతులు నిరాశ పడవద్దని మనుబోలు మండల వ్యవసాయ అధికారి ఎస్కే జాకీర్ తెలిపారు. రవి సాగుకు డిసెంబర్ 15 వరకు సమయం ఉందని చెప్పారు.ఏటా మనకు నవంబర్ డిసెంబర్ నెలలో కురిసే వర్షాలతోనే రబి సాగు జరుగుతుందని తెలిపారు.

## పోలేరమ్మ దేవాలయ నిర్మాణానికి వైసీపీ నేత "లక్ష" విరాళం

**విశాలాంధ్ర-మర్రిపాడు:** మండలం పెగళ్లపాడు గ్రామం లో గ్రామస్థులు ఏర్పాటు చేస్తున్న పోలేరమ్మ దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించమని కొన్ని రోజుల క్రితం పెగళ్ల పాడు గ్రామస్థులు వైఎస్ఆర్సిపి నేత దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్ రెడ్డిని కలిశారు. "పల్లె నిద్ర" కార్యక్రమానికి వచ్చిన కృష్ణ ప్రసాద్ రెడ్డి గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ కి "లక్ష" రూపాయలు నగదును అందచేసారు. ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ఆజాద్ సెంటర్లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి మహాత్మా గాంధీతో కలిసి ఎన్నో ఉద్యమాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి హమీద్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా, శానవాజ్, షబ్బీర్, తాజ్మల్ హుస్సేన్, శుభాన్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత రైతులను ఆదుకోండి: బిజెపి జిల్లా నేత బోలా

**విశాలాంధ్ర -మనుబోలు:** భారతీయ జనతా పార్టీ జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి రైతులను ఆదుకోవాలని జిల్లానేత బోలా శీను పేర్కొన్నారు. శనివారం ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా కరువుతాండవిస్తుందని,రైతాంగం వ్యవసాయానికి నీల్లు లేక దయనీయ పరిస్తితులలో ఉన్నారనీ ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను అన్నివిధాలా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## గుండెపోటుతో మత్స్య కార్మికుడి మృతి..పలువురి నివాళి

**విశాలాంధ్ర- నెల్లూరు టౌన్:** ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం గిరిజన సంఘాల ఐక్య వేదిక తరపున నియోజకవర్గ పరిధిలోని పడుగుపాడు పంచాయతీ లోని చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీలోని నివాసి అయిన చోటూరు చెంచయ్య తండ్రి కృష్ణమూర్తి వయస్సు 49 అనే మత్స్య కార్మికుడు చేపల వేటకై పెన్నా నదిలో చేపలు పడుతుండగా గుండె నొప్పి రావడం వలన స్థానిక ఆర్ ఎం పి డాక్టర్ వద్ద పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ వేయడం వలన మరణించాడు.మోతాదు కంటే అధికంగా డోస్ ఇవ్వడం వలన మరణిం చాడని నిర్ధారించారు. నదిడాం మచ్చు కార్మికుల సొసైటీ వారి తరఫున రూ.5 వేలువిరాళంగా కర్మక్రతువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి ఎల్ శేఖర్ గిరిజన సంఘాల ఐక్యవేదిక కో కన్వీనర్ ఇండ్ల రవి స్థానిక ఎంపిటిసి కల్లూరు లక్ష్మణ్ మచ్చు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బీద రవిచంద్రతో సమావేశమైన ఎస్టీ సెల్ నేతలు

**విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌ను మాగుంటలేఅవుట్‌లోని ఆయన నివాసంలో కలిసిన మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ఎస్టీ సెల్ నేతలుతెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలుగా నూతనంగా నియమితులైన కత్తి పద్మ నేతృత్వంలో గిరిజన నేతలు బీద రవిచంద్రనుసన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపి కావలి నియోజకవర్గ ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శులు మొగిలి.కల్లయ్య, కుదుముల గోపాల్, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, అధికార ప్రతినిధి కళావతి గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## ఓబయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల వైసీపీ నేతలు

**విశాలాంధ్ర-వరికుంటపాడు:** ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దాసరి యర్ర ఓబయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు వైసీపీ వరికుంటపాడు మండల నేతలు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్, తాతపూడి మోహన్, వేంపల్లి నారాయణ పలువురు ఆయన మిత్రులు ఉన్నారు.

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్:** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధుడు భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటూరినాగేశ్వరరావు మాటాడుతూ ఆయన దేశానికి సేవలు మరువలేనివి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, సలీం, రూబీ, ఫిరోజ్, సయ్యద్ జియావుద్దీన్, షేక్ కరిముల్లా, షేక్ గౌస్ బాషా, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ మా భాష, షేక్ కాలేషా, నజీర్, జిలానీ, షేక్ ఖలీల్, షాహుల్, హర్షద్, సుల్తాన్, రెహమాన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభకు రాపూరుఎంఆర్‌పిఎస్ నేతలు



**విశాలాంధ్ర- రాపూరు:** హైదరాబాద్‌లో ఎంఆర్ పిఎస్ వ్యవ స్థాపకులు మందాకృష్ణ మదాగ అద్వార్యంలో శనివారం జరిగు తున్నవిశ్వ రూప మహాసభ కు రాపూరు మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జీ చింత గుంటఅంకయ్య మాదిగ అద్వార్యాన హైదరాబాద్‌కు ఎమ్మార్పీ ఎస్ నాయకులు, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు..కలెక్టర్ హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: చీకట్లను తొలగించి వెలుగులు నింపే దీపావళి అంటే విజయానికి ప్రతీక అని, జిల్లా ప్రజలందరి జీవి తాలలో దీపావళి సరికొత్త వెలుగులు నింపాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఆకాంక్షించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరిం చుకుని కలెక్టర్ ఒక ప్రకటనలో ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు :మంత్రి డాక్టర్ కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలోని ప్రజలందరికీ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకుని శనివారం ఆయన ఒక ప్రకటనలో ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం లోని అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం పరితపిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి అమ్మవారి కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని, విజయ వంతంగా రాష్ట్రాన్ని పరిపాలించే శక్తియుక్తులు ప్రసాదించాలన్నారు. ఈ దీపావళి రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని మంత్రి కోరారు.

## నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు - మేయర్ స్రవంతి జయవర్ధన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దీపావళి పండుగను పురస్కరించుకుని నెల్లూరు నగర ప్రజలందరికీ మేయర్ శ్రీమతి స్రవంతిజయవర్ధన్ శుభాకాంక్షలను శనివారం తెలియజేశారు. ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సిరిసంపదలు ప్రసాదించే లక్ష్మీదేవి కృప ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ఆనందోత్సాహాలతో కుటుంబసభ్యుల నడుమ పండుగను జరుపుకోవాలని మేయర్ ఆకాంక్షించారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు :జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జడ్పీ చైర్ పర్సన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రతి ఒక్కరి జీవితం లో చీకట్లు తొలగి వెలుగులు నిండాలని, అందరికీ లక్ష్మీ కటాక్షం కలగాలని కోరు కుంటున్నాను.రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం పరిత పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అమ్మవారి ఆశీస్సులు నిండుగా ఉండి దుష్ట శక్తులపై విజయం సాధించి విజయవంతంగా రాష్ట్రాన్ని పరిపాలించే శక్తియుక్తులు ప్రసాదించాలన్నారు.

## నెల్లూరు ప్రజలకి దీపావళి శుభాకాంక్షలు- మాజీమంత్రినారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అందరి కష్టాలు పోవాలని.జీవితం బంగారం కావాలనిఏడాది పొడవునా దీపావళి వేడుకలు ఉండాలనిఅజ్ఞానం, అంధకారం ద్వేషం, అసూయ తొలగి ఆనందంతో గడపాలనిమాజీమంత్రి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొం గూరు నారాయణ ఆకాంక్షించారు. దీపావళి పండుగను పురస్కరించు కొని పొంగూరునారాయణ నెల్లూరు జిల్లా ప్రజలకి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. లక్ష్మీదేవి అమ్మవారి దీవెనలు మనతో ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

## కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఇంటూరి దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుచెడుపై మంచి సాధిం చిన విజయానికి సంతోషంగా దీపావళి జరుపుకుంటారని, ఈ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో కాంతులు వెద జల్లాలని కోరుకుంటూ, దీపావళి పండుగను సంతోషంగా కుటుంబ సభ్యులతో జాగ్రత్తగా జరుపుకోవాలని లక్ష్మీ దేవి అనుగ్రహంతో సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో ప్రజలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## మోసపూరిత నోటిఫికేషన్ లతో యువతను మభ్యపెట్టద్దు :బెజవాడ ప్రసాద్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్రం లో ఖాళీగా వున్న 2 లక్షల 35 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తానని యువత కు భూటకపు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి, ఒక్క జనవరి లో కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నేడు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రం లో లక్షల్లో ఉద్యోగాలు ఖాళీలు వుంటే వందల్లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ లు విడుదల చేసి నిరుద్యోగులను మరోసారి మోసం చేస్తున్నాడని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ ఆరోపించారు. పరిపాలన చేత కాని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగ యువత ఓటు రూపంలో బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ హెచ్చరించారు.

## బ్రిటీసర్ల గుండెల్లో నిదురించిన సమరయోధుడు అబ్దుల్ కలాం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శనివారం తన కార్యాలయంలో జాతీయ విద్యా దినాన్ని పురస్కరించుకొని అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి మాట్లాడుతూ భారత విద్యాశాఖ మంత్రిగా ఆయన వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టారన్నారు. జాతిని జాగృతం చేయడంలో, బ్రిటీషర్స్ నుంచి భారతదేశ విముక్తి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మండల అధ్యక్షులు గంగవరం వెంకట్రావు పట్టణ నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధ విరమణకు భారత్ జోక్యం చేసుకోవాలి: వామపక్ష పార్టీలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వామపక్ష పార్టీల ఆధ్వర్యంలోఆధ్వర్యంలో పాలస్తీనా ఇజ్రాయిల్ జరుగు యుద్ధాన్ని భారత ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని యుద్ధ విరమణ కు చర్యలు తీసుకోవాలని నెల్లూరులోని పుచ్చలపల్లి సుంద రయ్య విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సభకు సిపిఐ నగర కార్యదర్శి అడిగేల నాగేంద్ర సాయి అధ్యక్షత వహించగా ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ వామపక్ష నాయకులు రాంబాబు, అబ్బాయి రెడ్డి,లక్ష్మిరెడ్డి, తదితరులు మాట్లాడుతూ 1948 మే 14న ఇజ్రాయిల్ ఏర్పాటు ప్రకటన జరిగే దాకా పాలస్తీనా బ్రిటీష్ పర్యవేక్షణలో ఒక స్వతంత్ర దేశంగా ఉండేదన్నారు. జర్మనీ నుంచి ఇంకా యూరప్ దేశాల నుంచి తరిమివేయబట్ట యూదులను మానవత దృక్పథంతో పాలస్తీనా దేశం బ్రిటిష్ సిఫారసుతో తమ దేశములోకి సరనార్థులుగా అనుమతించి దన్నారు. అయితే దీని వెనుక ఉన్న కుట్రకోణం ఇజ్రాయిల్ ఏర్పాటుతో వెలుగులోకి వచ్చిందని తెలిపారు. పాలస్తీన భూముల్ని ఆక్రమించరాదని కాలనీలను కట్టరాదని ఐక్యరాజ్యసమితి తీర్మానాలు కూడా ఇంగ్లాండ్ ఫ్రాన్స్ సహకారంతో ఇజ్రాయిల్ ప్రభుత్వాలు తుంగలోతొక్కాయన్నారు. ఇప్పటికే దాదాపు 90శాతం పైగాపాలస్తీనాను ఇజ్రాయిల్ దురాక్రమణ చేసిందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్నలక్షలాది స్థానికపాలస్తీనా ప్రజలు సరిహద్దుగా సిరియా జోర్డాన్ టర్కీ ఇరాక్ లెబనాన్ మొదలైన దేశాలలో గుడారాలలో తలదాచుకుంటున్నారని వివరించారు. నెల రోజుల నుంచి గాజానగరంపై విపరీతమైన దాడులకుఇజ్రాయిల్పుంతకప్రభుత్వం ఎగబడిందిదాడిచేసిన వారి పైన చర్య తీసుకోవలసినది పోయి వేలాది మంది సాధారణ ప్రజలను స్త్రీలను, నిషేధించబడ్డ ఫాస్పరస్ బాంబులు వేసి అత్యంత కిరాతకంగా హతమారుస్తుందన్నారు. ఈ పరిస్థితుల్లో సర్వేజనసుఖినోభవంతు అనే సాంప్రదాయాన్ని కట్టుబడిన భారత దేశం తక్షణమే ఈ యుద్ధంలో జోక్యం చేసుకొని ఇజ్రాయిల్ తో మాట్లాడి యుద్ధ విరమణ చేయించాలని కోరుతూ ఈ ర్యాలీ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దూరక్రమణలను దాడులను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలైన సిపిఐ సిపిఎం సిపిఐ (ఎంఎల్), సిపిఐ (ఎంఎల్ న్యూ డెమొక్రసీ), తదితర వామపక్షాల పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహించింది.ఈ కా,ర్యక్రమంలో సిపిఐ నాయకులు వి రామరాజు సిరాజ్, షాన్ వాజ్, జిలాని ఖాన్ నాగేంద్ర ,ముక్తియార్,ఆదినారాయణ,హరయ్య ,శ్రీనివాసులు, షఫీ, చంద్రశేఖర్, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు పీరా, సత్యనారాయణ,మహిళా సంఘం నాయకురాలు వినోదమ్మ,వనజ, సిపిఎం నాయకులు ఎం మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు కత్తి శ్రీనివాసులు, కె అజయ్ కుమార్, జి నాగేశ్వరరావు రఫీద్, నగేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు లక్ష్మారెడ్డి, యానాదయ్య, పౌర హక్కుల సంఘం నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు, బ్రహ్మం. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ వందన సమర్పణ చేశారు. ఈనెల19వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు నెల్లూరు టౌన్ హాల్ రీడింగ్ రూమ్ లో సదస్సు జరుగుతుందని తెలిపారు.

## కెఎస్ఎస్ ఆధ్వర్యంలో టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - కావలి: కాపు సంక్షేమ సేన( కెఎస్ఎస్) ఆధ్వర్యంలో ముప్పాల వెంకటనారాయణ జ్ఞాపకార్థం పట్టణంలోని కెజిఎస్ స్టేడియంలో టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభం అయినది. ఈ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు, కెఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు సుధా మాధవ్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మును వెంకటసుబ్బయ్య, ప్రముఖ న్యాయవాది పొట్లూరి శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువత పక్కదారి పట్టకుండా, చదువులో బాగా రాణించడానికి ఈ ఆటల పోటీలు బాగా ఉపయోగపడతాయని, ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని, యువతను ప్రోత్సహించాలని అన్నారు. కావలి కెఎస్ఎస్ అధ్యక్షులు సాదు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పసుపులేటి బాబురావు, ఉపాధ్యక్షులు పాలడుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా వంతు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ యువతను ప్రోత్సహిస్తామని, మా కెఎస్ఎస్ జనసేన పార్టీకి అనుబంధంగా పనిచేస్తామని, జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ ని 2024 ఎన్నికలలో గెలిపించి సీఎంగా చూడటమే మా ఆశయమని తెలిపారు. ఇందులో సుమారు 50 టీమ్ లు పాల్గొనడం జరిగినదని, విజేతగా నిలిచిన టీమ్ కు బహుమతి ప్రధానం సోమవారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఎస్ కార్యదర్శి రామ్ శెట్టి కిషోర్, కావలి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పోకల చంటి, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తోట చరణ్, కావలి నియోజకవర్గ వీర మహిళ వెంగళశెట్టి కళ్యాణి, గోపిశెట్టి శ్రీనివాసులు, కావలి ఐటీ విభాగం విభాగం అధ్యక్షులు పసుపులేటి బాలు, ప్రవీణ్, సాయి, కావలి నియోజకవర్గ యూత్ కెఎస్ఎస్ అధ్యక్షులు హరికృష్ణ, కొణిదెల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో నాసిరకం నిర్మాణాలు

- సముద్రపు ఇసుక, తక్కువ సిమెంట్‌తో కట్టడాలు
- బేస్ మెంట్ సరిగా లేక కుంగుతున్న నిర్మాణాలు
- చిరు జల్లులకే కూలుతున్న ఇంటి గోడలు
- ఇళ్లలో ఎలా ఉండాలోనని లబ్దిదారుల ఆందోళన

వామపక్ష నేతలు, ప్రతిపక్ష పార్టీల నేతలు జరుగుతున్న తంతును చూసి ఖంగు తిన్నారు. వీటిలో నివాసం ఉంటే ప్రాణాలతో ఉండగలమా? అని ప్రశ్నించారు.

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గ కేంద్రంలోని ముసునూరు జగనన్న కాలనీ మెగా లే-అవుట్ లో నిర్మిస్తున్నఇల్లు కూలుతున్నాయి. నాలుగు రోజుల క్రితం కురిసిన చిరు జల్లులకు నిర్మాణంలో ఉన్న పలు ఇల్లుగోడలు కూలాయి. కొన్ని ఇళ్ళ బేస్ మెంట్లు కుంగాయి. సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో ఎప్పుడు కూలుతాయోనని లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇసుకలో సముద్రపు ఇసుకను కలిపి, తక్కువ సిమెంట్ తో కాంట్రాక్టర్లు నిర్మాణాలు కానిచ్చేసారని, నాసిరకం రాయిని వాడారని లబ్దిదారులు అంటున్నారు. కనీసం బేస్ మెంట్ కూడా సరిగా వేయకపోవడంతో అవి కుంగి పోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. పేదలకు ఇచ్చే ఇల్లే కదా అని నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అధికారుల మౌనం వెరసి లబ్దిదారులకు కష్టాలను తెచ్చి పెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేద వాడికి ఇల్లు ఉండాలనే సదుద్దేశంతో చేపట్టిన మహత్తర కార్యక్రమం అవినీతి కారణంగా నీరుగారిపోతుంది. అధికారులు, అధికార పార్టీ నాయకులు, కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడటం వలనే నాణ్యతా లోపం అని లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. ఈ ఇళ్ళలో ఎలా ఉండాలని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని వామపక్ష నేతలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. జగనన్న కాలనీ సందర్శించిన ప్రతి ఒక్కరు ... జగనన్న ఇళ్ళలో జరుగుతున్న అంతులేని అవినీతి పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. పిచ్చుకల, కాకుల గూళ్ళ కంటే ఘోరంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఇల్లు కాదు, ఊర్లు నిర్మిస్తున్నామన్న స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తన బినామీలతో నాసిరకపు ఇళ్ళను కట్టించి పెద్ద మొత్తంతో ప్రజల సొమ్ము లూటీకి తెగబడ్డారని విమర్శించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి లబ్దిదారులకు మంచి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు జగనన్న కాలనీ ని సందర్శించి నాణ్యతా ప్రమాణాలు పాటించని నిర్మాణాలు కూల్చివేసి, దృఢమైన ఇల్లు కట్టించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కలను సాకారం చేస్తారేమో చూడాలి.